భీమేశ్వరుని దర్శించుకున్న మాజీ సిజెఐ

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి.రమణ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్‌రావు, ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లా జడ్జి గంధం సునీత, జూనియర్ జడ్జి నిరూప పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్

కౌలు రైతుకు కష్టకాలం

- సక్రమంగా అందని రుణాలు
- 'అన్నదాత సుఖీభవ'కు నోచుకోని వైనం
- ప్రభుత్వ భరోసా లేక అవస్థలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కౌలు రైతులను కష్టాలు వీడడం లేదు. కౌలు రైతు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ నుంచి మొదలుకొని పంటల రుణాలు, ప్రభుత్వం నుంచే అందే పరిహారాల వరకు అన్యాయమే జరుగుతుంది. మరోవైపు ప్రభుత్వ విధానాల వల్ల పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఎరువులు, పురుగు మందుల ధరలు 2 నుంచి 3 రెట్లు పెరిగాయి. గిట్టుబాటు ధరలు దక్కకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చివరకు ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న వారిలో కౌలు రైతులే ఎక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి వారికి భరోసా కల్పిస్తే కౌలు రైతులకు కష్టాలు కొన్నయినా తీరే అవకాశం ఉంటుంది.

80 శాతానికి పైగా కౌలు రైతులే

కాకినాడ జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది రైతులు ఖరీఫ్ పంటలను సాగు చేయనున్నారు. ఇందులో దాదాపు 2,25,750 ఎకరాల్లో వరి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఇప్పటికే పలు చోట్ల పనులు ప్రారంభం అయ్యాయి. వర్షాలు లేక, కాలువల ద్వారా సాగునీరు సక్రమంగా అందని పరిస్థితుల్లో ఇబ్బందులు ఉన్నాయి. జిల్లాలో పంటలను సాగు చేస్తున్న వారిలో 80 శాతం మంది కౌలు రైతులే ఉన్నారు. అంటే జిల్లాలో సుమారు 1.50 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు అంచనా.

సిసిఆర్ కార్డుల్లో కోత

గత ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన కౌలు రైతు చట్టంతో వీరికి అన్యాయం జరుగుతోంది. సిసిఆర్ కార్డు ఉంటేనే ప్రభుత్వం పథకాలు ఇస్తామని చెబుతోంది. ఈ కార్డు ఇవ్వాలంటే భూ యాజమాని సంతకం తప్పనిసరి చేసింది. అనేక చోట్ల యజమానులు ఇందుకు ఒప్పుకోవడం లేదు. మరోవైపు ప్రభుత్వం సిసిఆర్ కార్డుల జారీ విషయంలో కోతలు విధిస్తోంది. కౌలు రైతుల సంఖ్యకు జారీ చేస్తున్న సంఖ్యకు అసలు పొంతన ఉండడం లేదు. లక్ష్యాన్ని తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 69 వేల మందికి జారీ చేయాలని లక్ష్యంగా తీసుకుంటే 54,766 మందికి మాత్రమే ఇచ్చారు. వాస్తవ సాగుదారుల సంఖ్యలో ఇది కేవలం 36 శాతం మాత్రమే.

అరకొర రుణాలే

వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద అప్పులు చేయాల్సి వస్తుంది. అధిక వడ్డీలు చెల్లించి అప్పులు తీర్చుతున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరోవైపు రుణాలు పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదు. సిసిఆర్ కార్డులో జారీ చేసిన వారందరికీ ప్రభుత్వం రుణాలు ఇవ్వాల్సి ఉన్న కేవలం 26,220 మందికి మాత్రమే 121.40 కోట్లు ఇచ్చి చేతులు దులువుకొంది. ఇంకా 28 వేల మందికి పైనే రుణాలు ఇవ్వాల్సి ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అమలు కాని కూటమి హామీ

అనేక పోరాటాల ఫలితంగా 2011 నుంచి కౌలు రైతులకు ఎల్ఇసి చట్టం వచ్చింది. దీని ద్వారా కౌలు రైతులకు కొంత మేలు జరిగింది. 2019లో వైసిపి ప్రభుత్వం ఎల్ఇసి రద్దుచేసి సిసిఆర్‌సి చట్టం తీసుకొచ్చింది. ఆ చట్టాన్ని రద్దు చేయాలని కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు సాగాయి. కానీ జగన్ ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేయలేదు. ప్రస్తుతం 2024లో కూటమి ప్రభుత్వం సిసిఆర్‌సి చట్టాన్ని రద్దు చేసి సాగుదారులకు మేలు కలిగే చట్టాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇచ్చిన వాగ్దానాన్ని మాత్రం అమలు చేయడం లేదు.

'అన్నదాత సుఖీభవ'పై మొండి చేయి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కౌలు రైతులు అందరికీ పంట పెట్టుబడి సాయంగా గత ప్రభుత్వం రూ.13,500 ఇస్తే తాము అధికారంలోకి వస్తే రూ.20 వేలు ఇస్తామని చెప్పింది. కానీ ఒక్క కౌలు రైతుకు కూడా ఈ సాయం అందలేదు. భూమిని నమ్ముకుని శ్రమ చేసి పంటల పండిస్తున్న కౌలు రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ఇస్తానన్న వాగ్దానాన్ని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోలేదు. మరో రెండు నెలల్లో 2025 సంవత్సరం గడువు ముగిస్తుంది. కౌలు రైతులకు ఇస్తానన్న పంట రుణాలు కూడా కౌలు రైతులకు దక్కడం లేదు.

గుర్తింపు కార్డుల జారీలో అన్యాయం

కౌలు గుర్తింపు కార్డులు చాలా మండలాల్లో 20 శాతం మందికి కూడా రావడం లేదు. వచ్చిన వారికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. కౌలు రైతులకు మేలు జరగాలంటే భూ యజమాని సంతకం లేకుండా సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి పంట రుణాలు ఇవ్వాలి.

- వి.రాజబాబు, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి.

ఏ సాయమూ అందడం లేదు

ప్రభుత్వం నుంచి కౌలు రైతులకు ఎటువంటి సాయం అందడం లేదు. అన్నదాత సుఖీభవ పథకం వర్తించలేదు. రుణాలు ఇస్తారేమో అనే ఆశతో బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు. అధికారులను అడుగుతుంటే మాట దాటవేస్తున్నారు.

- ఎల్.వీరబాబు, కౌలు రైతు, గండేపల్లి.

అప్పులతో సాగు చేస్తున్నాము

పంటలకు పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కానీ గిట్టుబాటు ధర మాత్రం దక్కడం లేదు. వ్యవసాయాన్ని నమ్ముకుని ఉన్నందున అప్పులతో సాగు చేస్తున్నాం. ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడంతోపాటు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి.

- మేడిశెట్టి శ్రీను, పి.మల్లవరం, తాళ్లరేవు మండలం.

సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జెసి రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ పి.త్రినాథ్, జిజిహెచ్ ఎఒ ఎన్.శ్రీధర్, బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచీ ప్రజల నుంచి వచ్చిన వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డుల్లోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, ఆటో డ్రైవర్ల సేవలో వంటి అంశాలకు చెందిన మొత్తం 353 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ నిమిత్తం పంపుతామని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జీదారులు, వారి అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్

అవిశ్వాసం చెల్లదని హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి - సామర్లకోట

అనేక మలుపులు తిరిగిన సామర్లకోట మున్సిపల్ ఛైర్‌పర్సన్ అవిశ్వాస తీర్మానం, రాజీనామాల నేపథ్యంలో తాజాగా హైకోర్టు అవిశ్వాస తీర్మానం చెల్లదంటూ తీర్పు ఇచ్చింది. సామర్లకోట మునిసిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణపై స్వపక్ష కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సక్రమంగా జరగలేదని పేర్కొంటూ, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆ తీర్మానాన్ని కొట్టివేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అధికార వైసిపికి చెందిన 25 మంది కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణపై అవిశ్వాస ప్రతిపాదన లేఖలను జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యకు అందజేశారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆ లేఖలను పరిశీలించి, మే 15న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కాకినాడ ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబును ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ నేపథ్యంలో ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ సమావేశం లోపభూయిష్టమని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు అప్పట్లో సమావేశం కొనసాగించవచ్చని, కానీ ఫలితాన్ని ప్రకటించరాదని ఆదేశాలు జారీ చేసింది. మే 15న అవిశ్వాస సమావేశానికి రెండు గంటల ముందు అరుణ రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించారు. అనంతరం మే 17న ఆమె తన రాజీనామా ఉపసంహరణ పత్రాన్ని కూడా సమర్పించారు. తాజాగా ఈ నెల 10వ తేదీన హైకోర్టు తుది తీర్పు వెలువరించింది. మే 15న జరిగిన అవిశ్వాస తీర్మానం సక్రమంగా జరగలేదని, కాబట్టి ఆ తీర్మానం చెల్లుబాటు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నకలు సోమవారం కార్యాలయానికి ఆన్‌లైన్‌లో అందినట్లు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య తెలిపారు. నోటీస్ ఇచ్చిన 30 రోజుల్లోగా అవిశ్వాస తీర్మానం పూర్తి చేయాలని, ప్రొసీజర్ ఆలస్యం అవడంతో అవిశ్వాస తీర్మాన ప్రక్రియను పక్కన పెట్టాలని తీర్పులో పేర్కొన్నట్లు చెప్పారు.

యూరియా కోసం రైతుల ఇక్కట్లు

యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో రైతులకు యూరియా పూర్తిస్థాయిలో అందక రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నామని వాపోతున్నారు. సోమవారం గండేపల్లి ప్రాథమిక సహకార సంఘం కార్యాలయానికి సుమారు 220 బస్తాలు పది టన్నులు రావడంతో రైతులకు ఏ విధంగా ఇవ్వాలో తెలియని పరిస్థితిలో వ్యవసాయ శాఖ సిబ్బంది, సొసైటీ సిబ్బంది నానా అవస్థలూప పడ్డారు. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా ఇస్తామని చెప్పడంతో సుమారు 300 మంది పైగా రైతులు లైన్‌లో నిలబడి తీసుకునేందుకు అవస్థలు పడినా కొంతమందికి అందకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. రైతులకు సకాలంలో యూరియా అందించాలని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోకపోతే ప్రతిఫలం తప్పదని హెచ్చరించారు.

కార్టూ'నిజం'



కల్తీ మద్యం అరికట్టాలని వైసిపి నిరసన

నకిలీ మద్యాన్ని అరికట్టాలని వైసిపి శ్రేణులు సోమవారం పలుచోట్ల నిరసన చేపట్టాయి. ఎక్సైజ్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రూరల్ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నకిలీ మద్యం తయారీ కేంద్రాలను కుటీర పరిశ్రమలుగా ఉన్నాయని మాజీ మంత్రి, వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. కాకినాడలోని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి ర్యాలీగా తరలివెళ్ళి వినతిపత్రం అందించారు. కన్నబాబు మాట్లాడుతూ నకిలీ మద్యం బారినపడి వేలాదిమంది ప్రాణాలు కోల్పోతుంటే కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు. టిడిపి నాయకులే స్వయంగా విక్రయాలు చేస్తున్నారఅన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురామ్, స్టేట్ ఎగ్జిక్యుటివ్ కౌన్సిల్ సభ్యులు బెజవాడ సత్యనారాయణ, గోపిశెట్టి బాబ్జి, అంగూరి లక్ష్మీ శివకుమారి, మాకినీడి శేషుకుమారి, పంతం ఇందిర, జమ్మలమడక నాగమణి, రామదేవు చిన్న, పుల్ల చందు, పెదపాటి నాగబాబు, కడియాల చిన్న, కొప్పిశెట్టి గణేష్, అనుసూరి ప్రభాకర్, కరీం బాషా, పబ్బినీడి పాపారావు, ఊబా శ్రీను, సారా రాజేష్, కొల్లా భాస్కర్, గింజాల నాగేశ్వరరావు, కర్రి చక్రధర్, తోటకూర శ్రీనివాస్, కోరాడ దుర్గాప్రసాద్, దవులూరి వెంకటరమణ, గంజా సత్తిబాబు, ఎం.కృష్ణంరాజు, కొప్పిశెట్టి శివ, సంగాడి మోషే, గంపల సత్యనారాయణ, బొడ్డు శ్రీను, సొడగం సూరిబాబు, వాసంశెట్టి రామారావు, సాదే లోహిదాసు పాల్గొన్నారు.

కోటనందూరు రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం తయారీ కుటీర పరిశ్రమలుగా ఏర్పాటు చేసి అమ్మకాలు సాగిస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని పట్టణంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం ఎక్సైజ్ సిఐ పట్టాభి చౌదరి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన మద్యాన్ని సరఫరా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి నకిలీ మద్యాన్ని సరఫరా చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.

పిఠాపురంలో ఆందోళన చేస్తున్న మాజీ ఎంపీ వంగా గీత, నాయకులు

పిఠాపురం పార్టీ కార్యాలయం నుంచి కోటగుమ్మం సెంటర్ మార్కెట్ మీదుగా ఎక్సైజ్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకుని నిరసన తెలిపారు. మాజీ ఎంపీ, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంగా గీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని పాలన సాగిస్తోందనాన్రు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్య మంత్రి జగన్ మద్యం నియంత్రణకు అనేక చర్యలు చేపట్టారని, గతంలో మద్యం షాపులు ఎక్కడో ఊరి చివరన ఉండేవని, ఇప్పుడు గుడి, బడి, జనావాసాలు అని తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గండేపల్లి రామారావు (బాబి), పార్టీ స్టేట్ సెక్రటరీ బత్తుల సాయి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, పార్టీ పట్టణ ప్రెసిడెంట్ రావుల మాధవరావు, కొత్తెం దత్తుడు, జవ్వాది కృష్ణ మాధవరావు, ఉలవల భూషణం, వజ్రపు వీరేష్, వజ్రపు బాబి, ముమ్మిడి శ్రీను, అల్లవరపు నాగ మల్లీశ్వరి, ఆనాల సుదర్శన్, అడపా రఘు, జెడ్‌పిటిసి లోవరాజు పాల్గొన్నారు.

పెద్దాపురం పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి నారా వారి కల్తీ మద్యం తయారీ ఒక కుటీర పరిశ్రమలా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కంటి సాయి ప్రసాద్, ఆవాల లక్ష్మీనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సేపేని రూప, పాలిక కుసుమ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ పాల్గొన్నారు.

కాకినాడలో వినతిపత్రం అందిస్తున్న మాజీ మంత్రి కురసాల కన్నబాబు

కోటనందూరులో వినతిపత్రం అందిస్తున్న మాజీ మంత్రి దాడిశెట్టి రాజా

జిఎస్‌టి సేవింగ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-ప్రత్తిపాడు, పెద్దాపురం

జిఎస్‌టి తగ్గింపుతో అందరికీ ప్రయోజనం చేకూరుతుందని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. ఆమె సోమవారం ఒమ్మంగి, ప్రత్తిపాడు గ్రామాల్లో పర్యటించారు. నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. సూపర్ జిఎస్‌టి.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గించడం ద్వారా అన్ని వస్తువుల ధరలూ తగ్గుతాయని, దీని వల్ల ప్రతి కుటుంబానికీ రూ.వేలు ఆదా అవుతాయన్నారు. అనంతరం జిఎస్‌టి తగ్గింపుతో కలిగే ప్రయోజనాలతో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల కన్నబాబు, యాళ్ల విశ్వేశ్వరరావు, అమరాది వెంకట్రావు, సుంకర సోమరాజు పాల్గొన్నారు.

పెద్దాపురంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపిడిఒ కెవి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయం నుంచి సిబ్బందితో కలిసి పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఒ జివి.శేఖర్ రెడ్డి, కార్యాలయ ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో స్టాల్ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ

ఆదిత్య ప్రొఫెసర్ వీరాస్వామికి డాక్టరేట్

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీ ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసరి వీరాస్వామి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించినట్టు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డాక్టర్ ఎవి.కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో దాసరి వీరాస్వామి సమర్పించిన థీసిస్‌కు డాక్టరేట్ లభించినట్టు తెలిపారు. ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, ప్రొఫెసర్ ఎంబి.శ్రీనివాస్. డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ రవి తంగజన్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్ అభినందనలు తెలిపారు.

అధికారులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకుకోవాలి

ప్రజాశక్తి-పిఠాపురం

విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అధికారులు చర్యలు చేపట్టాలని మద్యం మాదకద్రవ్యాల ప్రచార కమిటీ, ప్రజా సంఘాలు, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్‌లో పాడా అధికారులకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రచార కమిటీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు మండలాలు, గ్రామాల్లో నాటు సారా, బెల్ట్ షాపులు ద్వార మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నారన్నారు. వాటిని తక్షణమే అరికట్టలన్నారు. బ్రాందీ షాపులు పనివేళలు జిఒలు ఇచ్చిన టైమింగ్స్ అమలు జరపాలని ప్రభుత్వం చెబుతున్న అధికారులు పట్టీపట్టనట్లు వ్యవరిస్తున్నారన్నారు. అనేకసార్లు సమస్యను పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు కరణం విశ్వనాథం, మద్యం మాదకద్రవ్యాలు వ్యతిరేక ప్రచార కమిటీ మండల కన్వీనర్ వనపర్తి సూర్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు సాకా రామకృష్ణ, రవికుమార్, రాజాల నాగేశ్వరరావు, నానిబాబు పాల్గొన్నారు.

పేదలకు ఆహారం వడ్డిస్తున్న ఎంఎలఎ జ్యోతుల నెహ్రూ

అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. ఈ క్యాంటీన్‌కు సాయిరాం స్టీల్స్ అధినేత గుణ్ణం వెంకటేశ్వరరావు సాయం అందించారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ హాజరై పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మండపాక అప్పన్న దొర, మారిశెట్టి రాధ, ఎండి ఖాజా, బద్ది సురేష్ పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తునికి మణికర్ణిక టీమ్ సాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి మణికర్ణిక టీమ్ సహాయాన్ని అందించింది. మండలంలోని జె.కొత్తూరుకు చెందిన తలారి రాజు నిరుపేద కుటుంబానికి చెందినవాడు. దీర్ఘకాలిక అనారోగ్యంతో మంచాన్ని పట్టాడు. విషయం తెలుసుకున్న మణికర్ణిక యువజన సంఘం సభ్యులు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. మణికర్ణిక వ్యవస్థాపక అధ్యక్షుడు గున్నాబత్తుల పూజా అనూష, వైస్ ప్రెసిడెంట్ మొగలంక శ్రీనివాస్, సభ్యులు చిక్కాల మణికంత, క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ చైర్మన్ జుత్తుక నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలోని ఆర్అండ్ఆర్ కాలనీ ప్లాట్‌ఫామ్‌పై వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతుడు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చిన్న కోరుకొండ గ్రామానికి చెందిన రెడ్డిచర్ల నరసింహరాజు(39)గా పోలీసులు గుర్తించారు. భార్యతో విభేదాల నేపథ్యంలో ఆయన గోకవరం వచ్చాడు. పరిసర గ్రామాల్లో హోమ్‌నీడ్స్ వ్యాపారం చేస్తున్నాడు. సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

అట్రాసిటీ కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - సీతానగరం

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులో ఇద్దరు నిందితులను సీతానగరం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన మానుపాటి దుర్గాప్రసాద్ సెప్టెంబర్ 3న రఘుదేవపురం గ్రామంలో బూరలు వారి గుడి వద్ద వీర ఏసురాజుకు డబ్బులు ఫోన్ పే చేయడానికి బండికి స్టాండ్ వేశారు. అక్కడ నిలబడి ఫోన్ పే చేస్తుండగా అదే గ్రామానికి చెందిన తాడి దుర్గా సిద్దా కోటేశ్, సూరి లక్ష్మణ్ కలిసి దుర్గాప్రసాద్‌ను కులం పేరుతో దూషించారు. అతని భార్య పట్ల అసభ్యకరంగా మాట్లాడారు. అంతేకాకుండా వారిపై దాడికి పల్పడ్డారు. ఈ మేరకు దుర్గాప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ నిందితులైన సిద్దా కోటేశ్, సూరి లక్ష్మణ్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సోమవారం నార్త్ జోన్ డిఎస్‌పి శ్రీకాంత్ విచారణ జరిపి నిందితులను అరెస్టు చేశారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

కాలేజీ బస్సును ఢీకొన్న వ్యాన్

13 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలో కృష్ణంపాలెం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాడేపల్లిగూడెంలోని శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సు ఎప్పటిలానే విద్యార్థులను ఎక్కించుకుని బయలుదేరింది. ఈ బస్సు కృష్ణంపాలెం వద్దకు చేరుకునే సరిగా బొలెరో వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో 13 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని స్థానికులు వెంటనే దేవరపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 50 మంది వరకూ విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రమాదంలో బొలెరో వాహన డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి, క్లీనర్‌కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌ను రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం నుజ్జునుజ్జయ్యింది. దేవరపల్లి పోలీసులు ఘటనా ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని రామేశ్వరంపేటలో ఆదివారం రాత్రి బైకు ఢీకొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురానికి చెందిన గెడ్డం త్రిమూర్తులు (38) సూరంపాలెం ఆదిత్య కాలేజ్ క్యాంటీన్‌లో కూలి పని చేసుకుని జీవిస్తున్నాడు. రామేశంపేట సెంటర్ నుంచి కాలేజీకి నడుచి వెళుతుండగా రాత్రి 9 గంటల సమయంలో వెనుక నుంచి ఒక బైకు వేగంగా ఢీ కొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో త్రిమూర్తులు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శివనాగు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే పిజిఆర్ఎస్ : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కొవ్వూరు

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం పిజిఆర్ఎస్‌ను నిర్వహిస్తుందని ఆర్‌డిఒ రాణిసుస్మిత తెలిపారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన 9 అర్జీలను స్వీకరించారు. ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. 1100 మీ-కోసం కాల్ సెంటర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. అర్జీ ప్రస్తుత స్థితిని తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా ఆడ పిల్లల సంరక్షణ

ప్రజాశక్తి - సీతానగరం

ఆడపిల్లల రక్షణ సామాజిక బాధ్యత అని పిహెచ్‌సి వైద్యాధికారి కె.శైలజరాణి అన్నారు. సీతానగరం కస్తూరిబా గాంధీ జాతీయ స్మారక ట్రస్ట్‌లో సోమవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల అధ్యక్షతన ఆడపిల్లలను రక్షిద్దాం అనే అంశంపై అవగాహన కల్పించారు. బాలికలకు, వారి తల్లిదండ్రులకు, స్థానిక ప్రజలకు ఆడపిల్లల సంరక్షణ, అభివృద్ధిపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలజరాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రభుత్వ కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎం.సుధామయి, ఎంపిహెచ్ఇఒ వైఎస్.రాయుడు, పిహెచ్ఎన్ కె.ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్ కె.సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ పి.నందీశ్వరరావు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 137 అర్జీలు స్వీకరించామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అత్యధికంగా రెవెన్యూకు సంబంధించి 48, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 34 అర్జీలు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన అన్ని అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, పరిష్కార మార్గాలను చూపాలన్నారు.

విష్ణాలయం వీధిలో వర్షపు నీరు డ్రైనేజీ నీటితో నిండిపోయిన రోడ్లు

చెరువులను తలపిస్తున్న యానాం రోడ్లు

ప్రజాశక్తి - యానాం

యానాంలో సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి యానాం రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షానికి నియోజకవర్గ లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయి. ప్రధాన రహదారులైన చింతా వారి వీధి, హైస్కూల్ రోడ్, విష్ణాలయం వీధి, పిల్లారాయ వీధి, జిక్రియా నగర్, ద్రాక్షారామరోడ్డు, చిన్న సెంటర్లలో భారీగా వర్షం నీరు చేరింది. వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనదారులు, స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీల్లో పూడిక తీయకపోవడంతో వర్షాల సమయంలో వర్షం నీరు డ్రైనేజీ నీరు ఏకమై రోడ్లపైకి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీలు సరిగ్గా లేకపోవడం వల్లే వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోందని స్థానికులు అంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉపాధి గ్రామసభలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

ఉపాధి పనుల కోసం గ్రామసభ

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2026-27 సంవత్సరానికి సంబంధించి అధికారులు గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపిడిఒ సెలెట్ రాజు మాట్లాడారు. ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరూ ఇకెవైసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, గ్రామానికి ఉపయోగపడే పనులన్నిటిని ఉపాధి హామీ పథకంలో చేపట్టి గ్రామాన్నిఅభివృద్ధి చేయాలని సూచించారు. ఎపిఒ గంగాభవాని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ఇకెవైసి చేయించుకున్న ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ సర్పంచ్ పంపన సుబ్బలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ జనసేన నేత గంగా ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణమూర్తికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

మత రాజకీయాలను తిప్పి కొట్టాలి

ప్రజాశక్తి-కాకినాడ

దేశ రాజకీయ పరిస్థితులు, ప్రజల ఆర్థిక స్థితి రాను రాను దిగజారుతున్నాయని సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు తోరాటి లక్ష్మణమూర్తి 99వ జయంతి స్థానిక పాత పోర్ట్ రైల్వే స్టేషన్ అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించారు. తొలుత లక్ష్మణమూర్తి చిత్రపటానికి కార్మిక జట్టు మేస్త్రి వెంకన్న పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. లౌకిక దేశంలో మత రాజకీయాలు చోటు చేసుకోవడం, మతమే అధికారాన్ని చెలాయించడం అల్ప సంఖ్యాక ప్రజలకేకాక అత్యధిక సంఖ్యాక మతస్తులకు కూడా నష్టం చేకూరుస్తాదన్నారు. ప్రజాపాలన లక్ష్యసాధనకు లక్ష్మణమూర్తి జీవితాన్ని అర్పించారని కొనియాడారు. చింతపల్లి అజయ్ కుమార్, వాసంశెట్టి చంద్రరావు, మట్టా హరినాథ్, అంకం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఎస్ఐ పి.సత్యనారాయణ హెచ్చరించారు. కోరంగి పోలీసు స్టేషన్ పరిధిలోని జార్జిపేట, పి.మల్లవరం, వై.జంక్షన్ చెక్ పోస్టు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధారణ అంశాలపై ఆయన తనిఖీలు నిర్వహించారు. ఇ-చలానాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు ఎస్ఐ పలు సూచనలు చేశారు. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. రహదారి ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినంగా శిక్షిస్తామన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను తెలుసుకుని తదనుగుణంగా వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు ఆయా వాహనాలకు సంబంధించి పూర్తి రికార్డు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రికార్డు లేకుండా పట్టుపడితే వాహనాలను సీజ్ చేయడమే కాక ఆయా యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ఆదిత్యలో కిరణ్ అబ్బవరం టీమ్ సందడి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో కె.ర్యాంప్ సినిమా టీము సోమవారం సందడి చేసింది. కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా నటించిన ఈ సినిమా అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల కానుంది. సాయి కుమార్, వెన్నెల కిషోర్, చంద్రికా రవి నటించిన ఈ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా ఆదిత్య యూనివర్సిటీకి వచ్చిన కిరణ్‌కు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన ఆదిత్య అంటే తన సొంత సంస్థగా భావిస్తానని అన్నారు. డీన్‌లు డాక్టర్ డి.కిషోర్, ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, హాస్టల్ ఇన్‌ఛార్జి జి.హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన ఆలయ చైర్మన్

ప్రజాశక్తి - జగ్గంపేట

తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర సోమవారం ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి సీతరామకృష్ణ, మలిరెడ్డి సిరి, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షుడు పైలా శ్రీను, తంటికొండ దేవస్థానం బోర్డు సభ్యులు బొట్ట రామకృష్ణ పాల్గొన్నారు.

పితానికి పలువురి అభినందన

ప్రజాశక్తి-తాళ్లరేవు

వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకృష్ణకు పలువురు అభినందనలు తెలిపారు. పి.మల్లవరం సర్పంచ్ పంపన రామకృష్ణ, మట్టపర్తి లోవరాజు, వైదాడి శ్రీను, ఎంపిటిసి సభ్యురాలు బల్ల సంధ్యారాణి, కావూరి వెంకటేశ్వరరావు, సబ్బతి రామకృష్ణ, ఏసు, శీలం గోపాలకృష్ణ, మల్లాడి వీరబాబు, ఉండ్రు హరిబాబు, దంగేటి బాబులు పితాని నివాసానికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు.

నూతన ఉపాధ్యాయుల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గండేపల్లి, సామర్లకోట

మండలంలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించి 14 మంది నూతన ఉపాధ్యాయులు సోమవారం బాధ్యతలు స్వీకరించినట్టు ఎంఇఒ కెహెచ్.నాయక్ తెలిపారు. ఈ నెల 03వ తేదీ నుండి 10వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఉపాధ్యాయులు పాఠశాలలో జాయిన్ అయ్యారన్నారు.

సామర్లకోట మండలానికి చెందిన వివిధ పాఠశాలల్లో డిఎస్‌సి ద్వారా ఎంపికైన పది మంది నూతన ఉపాధ్యాయులు సోమవారం విధుల్లో చేరినట్టు ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కింద బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్, ఫిజికల్ డైరెక్టర్ అంశాలకు ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికై తమ తమ పాఠశాలల్లో బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ డిఎస్‌సి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య మాట్లాడుతూ గత రెండేళ్లుగా సబ్జెక్టు టీచర్ల కొరతతో ఇబ్బంది పడ్డ పాఠశాలలకు ఇప్పుడు కొంత ఊపిరి లభించిందన్నారు. నూతన ఉపాధ్యాయులు ఉత్సాహంగా విధులు నిర్వర్తించి, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 పి.పుల్లయ్య, ఆయ పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

సామర్లకోటలో నూతన ఉపాధ్యాయులతో ఎంఇఒలు

చట్టాలపై బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువు కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో ఐసిడిఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సదర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఏటా ఒక అంశంపై అవగాహన కల్పిస్తారని, దీనిలో భాగంగా ఈ సంవత్సరం 'బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు' అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బాల్య వివాహం, వివక్షపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 11 నుంచి 18 వరకు జరగనున్నాయన్నారు. దీనిపై బాలికలకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించి వారికి అధికారులతో బహుమతులు అందజేయనున్నామని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్‌కె.అరుణ మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించినా, లైంగిక వేధింపులకు గురి చేసినా, బాల్య వివాహాలు చేసినా సమాచారం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీసు 112కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.సుజాత, సిహెచ్.సుసన్న, శాంతి, వెంకటలక్ష్మి, పి.నాగమణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

చట్టాలపై బాలికలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పాడా పిజిఆర్ఎస్‌కు 38 అర్జీలు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక పాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ వేణుగోపాల్ రావు ప్రజలు నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 38 అర్జీలు అందాయన్నారు ఈ అర్జీలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం మూడు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలపై వినతి

పట్టణంలోని స్థానిక 2, 3, 4 వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని పాడా కార్యాలయంలోని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ కన్వీనర్ కరణం విశ్వనాథం మాట్లాడుతూ 2, 3, 4 వార్డుల్లో ఇళ్లల్లో వాడకం నీరు వెళ్లే ప్రధాన కాలువ లేదన్నారు. వర్షపు నీరుతో ముంపుకు గురైన ప్రదేశాల్లో నీరు వెళ్లడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అన్వర్ అహ్మద్ షేక్, జొన్నాడ పథ్వీరాజ్, జోగ రత్నరాజు, మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ సూర్యనారాయణ, వనపర్తి సూర్యనారాయణ, సిపిఎం నాయకులు కుంచే చిన్న, కోనేటి రాజు పాల్గొన్నారు.

3 నుంచి కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-కాకినాడ

ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నవంబర్ 3వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చారు. యూనియన్ కాకినాడ కమిటీ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ నిరసనలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వరరావు, ధనాల శ్రీనివాస్, బంగారు రాజేష్, నక్క లక్ష్మణరావు, సింగంపల్లి రమణ, నిమ్మకాయల ఈశ్వరరావు, తంగేళ్ల అప్పన్న పాల్గొన్నారు.

వైద్యుల సమ్మెకు మద్దతు

ప్రజాశక్తి-గోకవరం

వైద్యుల సమ్మెకు మద్దతుగా కొత్తపల్లి పిహెచ్‌సిలో వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. ఇన్ సర్వీస్ కోటా పెంపునకు పిహెచ్‌సి వైద్యులు సమ్మె చేస్తున్న విషయం విదితమే. దీనికి వారు మద్దతు తెలిపారు. గోకవరం కొత్తపల్లి పిహెచ్‌సిల్లో ఆశాడేలను డా విఘ్నేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాజేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కడియం

ఇటీవల ప్రమాదంలో గాయపడిన కడియపులంక పంచాయతీ పరిధి వెంకాయమ్మ పేటకు చెందిన కర్రి సత్యనారాయణ కుటుంబానికి ఉపసర్పంచ్ పాఠంశెట్టి వెంకటరామారావు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. సత్యనారాయణ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ద్విచక్ర వాహనంపై రంపచోడవరం వెళ్తుండగా గోకవరం వద్ద గుర్తు తెలియని వాహనం వెనకనుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో వారు తీవ్రంగా గాయపడ్డారు. కాకినాడ ఎమర్జెన్సీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాంజీ బాధితులను సోమవారం పరామర్శించి ఈ సాయం అందించారు. ఆయన వెంట పట్టా బాలు, వారా నగేష్, గొడ్డి సూర్యచంద్ర ఉన్నారు.

కానూరులో 'పోషణ్ మహా'

ప్రజాశక్తి - పెరవలి

కానూరులో సిడిపిఒ ఆశారాణి ఆధ్వర్యంలో సోమవారం పోషణ్ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసనలు నిర్వహించారు. బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భావన మధుపూర్ణచంద్, సూపర్‌వైజర్ వి.సరోజిని, జడ్‌పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజని, సొసైటీ ప్రెసిడెంట్ వాకలపూడి వీర్రాజు, ఎంపిటిసి కోలా లక్ష్మీసీతయ్యనాయుడు, వార్డు మెంబర్ బూరుగుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణం, కాకి వారి వీధి కాపురస్తులు కాకి యర్రయ్య గారి కుమారుడు తిరుపతి బాబు గారికి చెందిన దస్తావేజు నెంబరు 60/1998 గా రాసిన వీలునామా ఒరిజినల్ కాపీ ది.08-10-2025 వ తేదీన వారి ఇంటి వద్ద నుండి మున్సిపల్ ఆఫీసు వద్ద ఉన్న జిరాక్సు షాపు వద్దకు జిరాక్సు తీయించు నిమిత్తం వచ్చుచుండగా మార్గమధ్యములో పడిపోయినది. ఆ ఒరిజినల్ దస్తావేజులు ప్రకారం ఆ ఆస్థికి మా క్లయింటు అయిన కాకి తిరుపతి బాబు సర్వహక్కుదారులై ఉన్నారు. అందువల్ల దీనికి సంభందించి ఎటువంటి లావాదేవీలు మా క్లయింటు తప్ప ఇతరులు ఎవ్వరు చేసినా అవి చెల్లుబాటుకావని ఆ దస్తావేజులు దొరికిన వారు వెంటనే ఈ దిగువ చిరునామాలో అందచేయవలసిందిగా తెలియచేస్తున్నాము.

చిరునామా : కాకి తిరుపతి బాబు, తండ్రి : యర్రయ్య, కాకి వారి వీధి, నిడదవోలు పట్టణం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, సెల్ : 9618008432.

యన్.భాస్కరరావు, M.Com, B.L.
అడ్వకేట్, నిడదవోలు
తేది: 12-10-2025 **సెల్ : 93940 54561**
నిడదవోలు

In the Court of the III Additional Senior Civil Judge at Kakinada
A.S. No. 153/2019

Between:
Sundarapalli Srinivasa Rao and another ...*Appellants*
AND
Sundarapalli Durga Rao and others ...*Respondents*

To:
R-3: Peruri Kanakam, W/o. (late) Krishna, Hindu, House wife, D.No. 10-53, Satya Durga Nagar, Toorangi, Kakinada.

పై నంబరు అప్పీలు దావాలో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 22-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా, అడ్వకేట్స్
జవహర్ వీధి, సూర్యారావుపేట
కాకినాడ, సెల్: 9440323951

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 525/2024

Between:
Akula Prabhakar
Akula Suresh ...*Plaintiffs/ Petitioners*
AND
Premalatha Javar and Others ...*Defendants/ Respondents*

To:
Premalatha Javar, Hindu, age 58 yrs, D.No. 9-11-27, Opp: Ganesh Hotel, Isukaveedhi, Rajamahendravaram.

పై నెంబరు O.S. 525/2024 లో పిటీషనర్స్ ప్రతివాదులపై పై కోర్టులో పర్మినెంట్ ఇంజెక్షన్ దాఖలు చేయడమైనది. 1వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ఆర్డరు వేసియున్నారు. కావున **ది. 23-10-2025 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కె.ఎస్.భూలోకేశ్వరరావు (భూలోక్)**
13-10-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 525/2024 in **I.A. No. 194/2024**

Between:
Akula Prabhakar
Akula Suresh ...*Petitioners/ Plaintiffs*
AND
Premalatha Javar and Others ...*Respondents/ Defendants*

To:
Premalatha Javar, Hindu, age 58 yrs, D.No. 9-11-27, Opp: Ganesh Hotel, Isukaveedhi, Rajamahendravaram.

పై నెంబరు దావాలో I.A. 194/2024 Interim Injunction పిటీషను పై కోర్టులో పిటీషనర్స్ దాఖలు చేయడమైనది. సదరు పిటీషనులో 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ఆర్డరు వేసియున్నారు. కావున **ది. 23-10-2025 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కె.ఎస్.భూలోకేశ్వరరావు (భూలోక్)**
13-10-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 525/2024 in **I.A. No. 66/2025**

Between:
Akula Prabhakar
Akula Suresh ...*Petitioners/ Plaintiffs*
AND
Premalatha Javar and Others ...*Respondents/ Defendants*

To:
Premalatha Javar, Hindu, age 58 yrs, D.No. 9-11-27, Opp: Ganesh Hotel, Isukaveedhi, Rajamahendravaram.

పై నెంబరు దావాలో I.A. 66/2025, నెలసరి అద్దె డిపాజిట్ చేయు నిమిత్తం పిటీషనర్స్ పై కోర్టులో పిటీషను దాఖలు చేయడమైనది. సదరు పిటీషనులో 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ఆర్డరు వేసియున్నారు. కావున **ది. 23-10-2025 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కె.ఎస్.భూలోకేశ్వరరావు (భూలోక్)**
13-10-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ కాకినాడ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.52/2025
OS.No.1181/2019

Between:-
యరమాటి సుబ్బన్నరావు చౌదరి వగైరా ...DHRs
మరియు
పసల సత్యన్నారాయణ వగైరా ...JDRs

To.
1వ JDR:- Pasala Satyanarayana, S/o.Veerraju 57years, Business, Resident of Flat No.301, ZOHA Residency, D.No.13-2-9, Latchiraju Street, Surya Rao Peta, Kakinada.
2వ JDR:- Pasala Baby Rani, W/o. Satyanarayana, 53years, House Wife, Resident of Flat No.301, ZOHA Residency, D.No.13-2-9, Latchiraju Street, Surya Rao Peta, Kakinada.
3వ JDR:- Pasala Priyanka, D/o. Satyanarayana 30years, Student, Resident of Flat No.301, ZOHA Residency, D.No.13-2-9, Latchiraju Street, Surya Rao Peta, Kakinada.

పై నెంబరు E.P. లో పైన తెలిపిన JDRs కు పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు ఆర్డరు 21 రూల్ 64 మరియు 66 నోటీసులు(వేలంనోటీసులు) పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన సదరు పైన తెలిపిన 1టు3 JDRs పై కోర్టు వారి ఎదుట **ది.22-10-2025వ** తేది ఉదయం **గం|| 10.30ని||లకు** హాజరయి ఆక్షేపణలు వున్న ఎడల తెలియపర్చు కోవలెను. లేనిఎడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

మెర్ల సూర్యనారాయణ
మల్లంపల్లి సర్వేశ్వరరావు
కాకినాడ అడ్వకేట్స్, కాకినాడ
09-10-2025 సెల్.9848265645

పిడుగుతో విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రాజపూడి, భలబద్రపురం మధ్యలో పడిన పిడుగు పాటుకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సోమవారం తెల్లవారుజామున పెద్ద శబ్దంతో ఆయా గ్రామాల మధ్యలో పిడుగు పడింది. ఆ పిడుగుపాటుతో రాజపూడి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్లు, పిన్నింగ్ ఇన్సులేటర్లు పాడయ్యాయి. రాజపూడి, మన్యంవారిపాలెం, గోవిందపురం గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ ఎఇ మాధురి వెంటనే వెళ్లి తమ సిబ్బందితో పనులు చేయించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

CHANGE OF NAME

I, VASAMSETTI SRINIVAS, S/o Satyanarayana, Previously called VASAMSETTY SRINIVAS (Old Name) Resident of 1-46, Sundar Nagar Colony, Rollapalem Village, Amalapuram Mandal, Dr. B.R Ambedkar Konaseema District, Pincode - 533218. Now changed my name from **VASAMSETTY SRINIVAS** (Old Name) to **VASAMSETTI SRINIVAS** (New Name). Hence forth I will be called as **VASAMSETTI SRINIVAS** (New Name) for all purpose.

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం, రౌతులపూడి గ్రామ కాపురస్తులు వాసిరెడ్డి కృష్ణమూర్తి, డోర్ నెంబర్: 3-17/1, పాత బజార్, రౌతులపూడి యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ **B3628264,** తేదీ. 30-08-2001 (విశాఖపట్నం) కలదు. ది. 02-08-2025వ తేదీన మా ఇంటి నుండి సినిమా థియేటర్ సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలియచేయగలరు.

వాసిరెడ్డి కృష్ణమూర్తి
S/o. వెంకన్న దొర, డోర్ నెంబర్: 3-17/1
పాత బజార్, రౌతులపూడి - 533446
కాకినాడ జిల్లా, సెల్: 8919991611

పాస్‌పోర్టు పడిపోయినది

రొట్టె బేబి, W/o. వీరభద్రరావు, డో.నెం. 1-358, ఎస్.సి.పేట, నరేంద్రపురం విలేజ్, రాజానగరం, తూ||గో||జిల్లాలో నివసిస్తున్న నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది. 06-2-2014వ తేదీన **L6995846** నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసియున్నారు. సదరు పాస్‌పోర్టు నేను ది. 14-6-2025వ తేదీన నరేంద్రపురం నుండి రాజానగరం ఆటోలో వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

రొట్టె బేబి
సెల్: 6305103669

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 53/2025 in A.C.No. 181/2023

M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
Formerly M/s. శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ Co-Ltd. జంగారెడ్డిగూడెం బ్రాంచ్
Rep. by GPA Holder ...DHR
Vs
గడిమి భానుశ్రీ ...JDR

1st JDR:
గడిమి భానుశ్రీ, W/o. సురేంద్ర, వయస్సు 31 సం||లు, స్త్రీ, D.No: 17-5A, రాములమ్మ చెలక, సాలిపేట, జంగారెడ్డిగూడెం.
వాయిదా: 22-10-2025

పై నెంబరు E.P లో 1st JDR అయిన మీ పై Award బాకీ రాబట్టుకొనే నిమిత్తం మీ తాలూకు E.P షెడ్యూలు ఆస్థి జప్తు చేయించమని దాఖలు చేసిన E.P లో U/R 21 Rule 54 CPC Notice కోర్టు ద్వారా Post ద్వారా పంపించియున్నాను. మీరు ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ నెంబరు EP లో 1st JDR అయిన మీరు **ది. 22-10-2025 వ తేదిన ఉదయం గం. 10:30 ని||లకు** లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

M.S.S. CHAKRAPANI
కొవ్వూరు Advocates, Kovvur
ది. 13-10-2025 Cell: 93476 25845

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. 86/2022, O.S. 115/2022

Between:
పిటీషనరు(వాది):
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొవ్వూరు మెయిన్ బ్రాంచి, కొవ్వూరు
AND
రెస్పాండెంట్లు (ప్రతివాద్లు):
శ్రీమతి కొచ్చెర్లకోట ఉష మరియు 2 ఇతరులు

To:
1. Kotcherlakota Usha, W/o. late Subrahmanyam, Door No. 3-92/1, Arikirevula, Kovvuru Mandal, E.G.Dist.,
2. Master K.L.S.Bhuvanesh, S/o. late Subrahmanyam.
3. Master K.S.P.Shanmukham, S/o. late Subrahmanyam.

2, 3 రెస్పాండెంట్లు (ప్రతివాద్లు) మైనర్లు అయినందున గార్డియన్ తల్లి 1వ రెస్పాండెంటు (ప్రతివాది) శ్రీమతి కొచ్చెర్లకోట ఉష, W/o. late సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 3-92/1, ఆరికిరేవుల, కొవ్వూరు మండలం, తూ||గో||జిల్లా.

పై నెంబరు పిటీషను I.A. 86/2022 ను పిటీషనరు (వాది) 1 టు 3 రెస్పాండెంట్లు (ప్రతివాద్లు)పై 2, 3 రెస్పాండెంట్లుకి గార్డియన్‌గా 1వ రెస్పాండెంటుని Appoint చేయించమని 1వ రెస్పాండెంటు అందులకు అంగీకరించని యెడల కోర్టు గార్డియన్‌ను Appoint చేయించమని కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు 1 టు 3 రెస్పాండెంట్లుకి నోటీసులు బేటాలు కట్టినప్పటికిన్నీ మీకు అమలు కానందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఆర్డరు వేసివున్నారు. కావున పై నెంబరు పిటీషనులో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల మీరు **ది. 28-10-2025వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించడమగును.

MADDIPATI SRINIVAS, Advocate
Kovvur, Cell: 9346650165